
# అనివార్యం



కార్యనిర్వహణలో ఏమైనా లోటుపాట్లు జరిగితే కటువుగా మాట్లాడడం అనివార్యమని ఆఫీసరు హెచ్చరించాడు. తండ్రిలాంటి వారు, ఏమైనా అంటే ఏమీ అనుకోనని ట్రెయినింగు కోసం వచ్చిన అభ్యర్థి మనవి చేశాడు. ఆ తండ్రిలాంటి మనిషి తండ్రే అయితే కొడుకు ఏమంటాడు?

## ర్యాలి సూర్యనారాయణ

"గుడ్‌మార్నింగ్, సర్!" అనే అభివందన వాక్యంతో తల పైకి ఎత్తి చూశారు, అంతవరకూ ఏవో రాసుకుంటున్న ఆఫీసర్ ఆరెస్‌కౌతా. ఎదురుగా ఠీవిగా, నిలుచుండి చిరునవ్వు నవ్వుతున్న యువకుడు కనిపించాడు. అంతే! కొన్ని క్షణాల వరకు ఆయన చూపులు ఆ యువకుని మీదనుండి తిరిగి రాలేకపోయాయి. ఏదో తెలియని మధురానుభూతి ఆయనలో సంచరించింది. అందులోంచి తేరుకుంటూ, అప్రయత్నంగా తన చేయి ఎదురుగా ఉన్న కుర్చీవైపు చూపుతూ కూర్చోమన్నట్టు సంజ్ఞ చేయగలిగారు.

ఆ యువకుడు కూర్చున్న కొంచెం సేపటికి మామూలు ధోరణిలో వచ్చినట్టనిపించిం దాయనికి. ప్రస్తుత కార్యోన్ముఖులై—

"వెల్! మిస్టర్—"

"రావ్!"

"గుడ్! మిస్టర్ రావ్! మీరు వచ్చిన పని—"

సమాధానంగా యువకుడు ఒక కాగితం అందించాడు. దానిని పరిశీలించిన కౌతాగారి మొహంలో వెలుగు లీలామాత్రంగా కనిపించింది.

"వెరీ గ్లాడ్, మిస్టర్ రావ్! హార్టీ

సెల్‌కమ్! మీా రిక్కడ అసిస్టెంటు మేనేజరుగా రావడం చాలా సంతోషం. అందులోను ఈ ట్రెయినింగ్ కోసం నా దగ్గిరికి రావడం నాకు మరింత సంతోషంగా ఉంది. కాని—''

''మీా కా సందేహం అక్కరలేదు, సర్! కార్యనిర్వహణలో మీారు చండ శాసనులని తెలిసే, మీా దగ్గిర వేయించు కున్నాను ట్రెయినింగ్‌కి. ప్రారంభం లోనే మీావంటి అనుభవజ్ఞుల దగ్గిర ఉరిఫీదు పొందితే, ముందు ముందు ఉద్యోగం సులభంగా చేయవచ్చునని నా నమ్మకం! మీా పేరుప్రతిష్ఠలు—''

''థాంక్స్! కష్టపడి, నిజాయితీగా పనిచేస్తే, ఎవరికైనా లభిస్తాయి. ఎటొచ్చీ మన ధర్మనిర్వహణలో ఎలాంటి అడ్డంకులు వచ్చినా, లెక్కచేయకుండా చిత్తశుద్ధితో ముందుకు పోగలిగితే—''

''ఆ సామర్థ్యాన్ని సంపాదించ డానికే మీా దగ్గిరికి వచ్చాను. మీా అండదండ లుంటే—''

''హృ ద య పూ ర్వ కం గా నా శాయశక్తులా సహాయపడతాను. నా అలవాటు ప్రకారం, కార్యనిర్వహణలో ఎప్పుడైనా కటువుగా మాట్లాడితే—''

''తండ్రిలాంటివారు, మీా రేమన్నా వే నేమీా అనుకోను. మీారుకూడా నన్ను మందలించడానికి ఎప్పుడూ సంకోచించవద్దని మనవి.''

''గుడ్! అలాగే!'' అని కాలింగ్ బెల్ నొక్కి వచ్చిన బంట్రోతుతో మేనేజర్ గారికి కబురంపారు మిస్టర్ కొత్తా.

''మేనేజర్ రాగానే, ఆయన మిమ్మల్ని అన్ని సెక్షన్లకీ పరిచయం చేస్తారు. ఆ తరవాత జాయినింగ్ రిపోర్టు ఇచ్చేసి ఈ వేళటికి వెళ్లిపొండి. మీా ఏర్పాట్లు చూసుకుని— అన్నట్టు ఎక్కడ పుటప్ చేశారు? ఫామిలీని—''

''అబ్బే, ఇంకా స్వంత ఫామిలీ ఏర్పడలేదండీ. నేను, మా అమ్మగారు మాత్రమే. ఇక్కడ ఉన్న నా ఫ్రెండ్‌కి ముందే రాశాను. అత నేదో ఏర్పాటు చేశాడట. ఒకసారి అతనిని కలుసుకుని మాట్లాడి, రేపు అమ్మగారిని తీసుకు రావడమే!''

''మంచిది. అలాగే చేయండి. మీా కేదైనా అవసరం వస్తే నాకు—''

''థాంక్స్, అలాగేనండి.''

అంతలో మేనేజరు రావడం, కొత్తా గారు ఆయనకి విషయం చెప్పి, మిస్టర్ రావ్‌ని పరిచయం చేసి పంపడానికి సిద్ధం చేయడం జరిగింది. సెలవు తీసుకోడానికి లేచినిలబడిన మిస్టర్ రావ్ వైపు చేయి ముందుకు చాపారు మిస్టర్ కొత్తా! దానినందుకుని, హృదయ పూర్వకంగా షేక్‌హాండ్ ఇచ్చి బయటకు నడిచాడు మిస్టర్ రావ్.

వెడుతున్న ఆ యువకునివైపే చూస్తున్న మిస్టర్ కొత్తాగారికి తనలో అంతర్వాహినిగా ఉన్న అనురాగ స్రవంతిని ఎవరో కదిలించినట్లయింది. ఆ యువకునిపైనవే కేంద్రీకృతమైన ఆయన ఆలోచనల మధ్య ఆ యువకుడు ఇందాకా మాటల సందర్భంలో అన్న మాటలు ''తండ్రిలాంటివారు'' అనేదే పదేపదే చెవి లోలోపల వినిపించి నట్లయింది. అదే దృష్టితో ఆలోచి స్తున్న ఆయన ఆలోచనలు గజిబిజిగా అయిపోయి క్రమంగా సుదూర గతం వైపు దారితీయడం మొదలుపెట్టాయి.

* * *

కొత్తా విశ్వనాథశాస్త్రిగారంటే ఆ రోజుల్లో, ఆ చుట్టుపక్కల తెలియని వా రుండేవారు కారు. ఐశ్వర్యంలోనే కాకుండా, ఆహితాగ్నిగా, ఆచార సంప్రదాయాలను అక్షరాలా పాటించే ఆగమశాస్త్రపండితుడుగా ఆయన ఎంతో పేరు సంపాదించాడు. ప్రాచీన సంప్రదాయాలను, శాస్త్రాచారా లను తాను ఆచరించడమే కాకుండా, దాని నొక ధర్మంగా తీసుకొని వాని సంరక్షణకు నడుంకట్టి సమయమూ, సంపదాకూడా వినియోగించేవారు. అందుకే ఆయన మాటంటే అందరికీ అంత గౌరవం.

సనాతనులచే అంతగా మెప్పుపొందిన విశ్వనాథశాస్త్రిగారంటే అధునాతను లకికూడా గౌరవం ఉండడం ఒక విచిత్ర పరిణామం. కారణం, ఆయన ఎప్పుడూ అధునాతన పద్ధతులను తృణీ కరించకపోగా, వీలైనంతవరకు వానిని అర్థం చేసుకుని, అందులోని మంచిని గ్రహించడానికే ప్రయత్నించడం.

ప్రాచీనమైనంతమాత్రాన అంతా గొప్పదీకాదు, అధునాతనమైనంత మాత్రాన అంతా చెడ్డదీ కాదు— అనేదే ఆయన సిద్ధాంతం. ఆయన లోని ఈ రకమైన విచక్షణాపరిజ్ఞానమే మారుతున్న విలువలతోబాటు మన జీవితాలనుకూడా తదనుగుణంగా మార్చుకోవాలనే లౌక్యంకూడా నేర్పింది ఆయనకి. తత్ఫలితమే, తన ఒక్కగా నొక్క కుమారుడైన రామశాస్త్రిని అంతవరకూ చెప్పించిన వేదవిద్యతో బాటు పాశ్చాత్య విద్యాభ్యాసానికి ఇంగ్లీషు చదువుల్లో ప్రవేశపెట్టడం.

అప్పట్లో దానిమీాద ఎంత దుమారం రేగినా ఆయన లెక్కపెట్ట లేదు.

''ముందుముందు పరిస్థితులు ఎలా మారతాయో మన మేం చెప్పగలం? మన తరంవారికి ఎలాగైనా దీనితో గడిచిపోతుంది. ముందుతరాల వారికి దీనివల్ల భుక్తి గడవకపోతే, మనకి సడి ఏడవకుండా ఇప్పటినుంచీ ఒక దారి చూపించడం మన విధి. అంతేకాని గగ్గోలుపడడంలో అర్థం లేదు'' అనేవారు.

అంతేకాదు, ఆయన ఇంకో విషయం కూడా చెప్పేవారు — ''ఈ భారత భూమిపై జన్మించినవాడు ఎన్ని వేషాలు వేసినా, ఎంత దూరదేశాలు తిరిగినా, ఈ దేశంపై అడుగు పెట్ట గానే, వాడిలో అంతర్వాహినిగా ప్రవహించే ఈ ధార్మిక జీవస్రవంతి వాడిని భారతీయుడుగా చేసితీరుతుంది. అప్పుడు వాడు తప్పక ఈ ఆచార సంప్రదాయాలకు తల ఒగ్గక తప్పదు'' అని.

ఆ ధైర్యంతోనే ఆయన తన కొడుకుని ఇంగ్లీషుచదువులో పెట్టారు.

పులి కడుపున మేకపిల్ల పుట్టదు కదా! రామశాస్త్రికూడా చదువులో తండ్రికి తగ్గ తనయు డనిపించు కున్నాడు. అన్నింటిలోను మొదటగా వచ్చేవాడు. మెట్రిక్యులేషన్ పరీక్ష అయిన తరవాత విశ్వనాథశాస్త్రిగారు తన కుమారునికి వివాహం చేసేశారు. ''అష్ట వర్షాత్ భవే త్కన్యా'' అనే ఆర్యోక్తికి భంగం లేకుండా, అయినింటి పిల్లని, అన్నివిధాల అనుకూలవతి అయిన జానకీదేవిని రామశాస్త్రికి ఇచ్చి సశాస్త్రీయంగా అయిదు రోజులా వివాహం జరిపించారు.

విశ్వనాథశాస్త్రిగారి వియ్యంకుడు వీరభద్రశాస్త్రిగారుకూడా అన్ని విధాలా ఆయనకు ఉజ్జీయే! అఖండ పాండితీగరిమతోబాటు అతులితైశ్వ ర్యాన్నికూడా సంపాదించారు ఆయన. ఆ వీరభద్రశాస్త్రిగారికి ఈ జానకీదేవి ఒక్కతే కూతురు. ఆయన భార్య తరపువారు మాత్రం అధునాతన పద్ధతిలో పెరిగి అంతస్తుగల ఉద్యోగా ల్లోనే ఉన్నారు. అందుచేత జానకీ



పదుపుంతల్లి ఫోటో—పి. వి. సుబ్రహ్మణ్యం (తిరుచ్చి—2)

ఒకటి, రెండు, మూడు
నెలలు నిండే లోగా తెప్పించు
కోండి మీ ఫారెక్స్ పుస్తకం
ఉచితంగా




క్రొత్తగా తల్లులైనవారికి ముఖ్యావసరం!
తపాలా ఖర్చుల నిమిత్తం 20 పైసల స్టాంపులు జతపరచి, ఈ కూపను తక్షణమే డిపార్ట్‌మెంట్ ఎ-5, పోస్ట్ బాక్స్ 202, బొంబాయి-1కి పంపండి (ఏ భాషలో కావాలో వ్రాయండి)

మీ పేరు ______
మీ పాప పేరు (పేరు పెట్టినచో) చిరంజీవి/చిరంజీవిని ______
______ వయసు ______
చిరునామా ______ భాష ______

CMGF-5-202-TEL

దేవికి రెండు రకాల సంస్కృతి, నాగరికతా పద్ధతులతో పరిచయం ఏర్పడింది.

వివాహం విషయంలో రామ శాస్త్రికి పెద్ద సామెత అన్వయించ లేదు. పెళ్లి అయిన తరవాత మామూలుగా పై చదువులు ప్రారంభించాడు. ఒక్కొక్క మెట్టే సులువుగా ఎక్కేసి, పట్టభద్రుడయ్యాడు. అటు చేతికి పట్టా వచ్చింది, ఇటు ఇంటికి జానకీదేవి కాపరానికీ వచ్చింది. జీవితమాధుర్యాన్ని చవి చూస్తూనే, ఉద్యోగ ప్రయత్నం చేస్తున్న రామశాస్త్రికి అనుకోకుండానే విదేశ విద్యాభ్యాసానికి అవకాశం వచ్చింది.

ఎగిరి గంతేశాడు రామశాస్త్రి.

ఎదలోనే దిగులు దాచుకుంది జానకీ దేవి.

ఎంతో ఆందోళన చెందారు వయోవృద్ధులు విశ్వనాథశాస్త్రిగారు. కాని జరగవలిసింది జరగక మానదు! రామశాస్త్రి విదేశాలకి వెళ్లిపోయాడు. వెళ్లేముందే తన ప్రథమ పుత్రునికి తండ్రిగారి పేరే కొంచెం అధునాతన రీతిలో "విశ్వనాథరావు" అని పేరు పెట్టుకున్నాడు. అద్దాలలోని బిడ్డడిని, ఆ మహా ఇల్లాలిని విడిచి తన చదువుల కోసం విదేశాలకి వెళ్లిపోయాడు. పాపం, జానకి ఇటు చిన్నవిశ్వనాథాన్ని, అటు పెద్దవిశ్వనాథాన్నికూడా సాకుతూ వచ్చేది. ఎప్పటికైనా తన సంసారం తన దౌతుందనే ధీమాతో రోజులు గడుపుతూ ఉండేది.

ఆ తరవాత జరిగిన విషయాలన్నీ విదేశాలలోని రామశాస్త్రికి ఉత్తరాల ద్వారానే తెలుస్తూ ఉండేవి. అందులో కొన్ని జానకి రాయడంవల్ల, మరికొన్ని ఇతర దగ్గర బంధువులు రాయడం వల్ల తెలిసేవి. ఆ విధంగా తెలిసిన విషయాలే – తాను విదేశాలకి వెళ్లిన కొద్ది కాలానికే తండ్రి విశ్వనాథ శాస్త్రిగారు పరమపదించడము, ఇంక ఆ ఊళ్లో ఉండలేక తన భార్య జానకి చంటికుర్రాడితో ఆమె అన్నదమ్ముల దగ్గరకి వెళ్లిపోవడమూను.

ఆ వెళ్లేటప్పుడు జానకి తమ ఆస్తిపాస్తుల విషయంలో తగు ఏర్పాటు చేసి, తా నెక్కడ ఉన్నా, తన జీవితం దివ్యంగా గడిచిపోయేవిధంగా కట్టు దిట్టం చేయడం మొదలైనవికూడా జరిగాయి.

ఒక్కొక్క విషయం తెలిసినప్పుడల్లా రామశాస్త్రి మనసు కొంచెం చలిస్తూ ఉండేది. తండ్రి పోయేట

ప్పుడు తాను దగ్గిర లేకపోవడం ఎంత దురదృష్టమో చాలాకాలందాకా అతనిని వేధిస్తూనే ఉండేది.

అలాగే తన భార్య, బిడ్డడు ఆ ఊరు విడిచి వెళ్ళిపోయినందుకూ అతనెంతగానో మథనపడ్డాడు. విదేశాలకి పోకుండా తానే అక్కడ ఉంటే, పరిస్థితులు ఇంకోలా పరిణమించేవి కదా అని ఊహించుకునేవాడు. ఎక్కడున్నా, వాళ్ల యోగక్షేమాలు తెలుసుకుంటూ తృప్తి చెందేవాడు.

అందుకనే అన్నారు — "మనుషులు దూరమైతే అంతరంగాలు దూరం అవుతాయా?" అని.

కాని అంతరంగాలనికూడా మార్చగలిగే శక్తి అనంతమైన కాలానికి ఉంది. దాని ప్రాబల్యాన్ని తప్పించుకోవడం మహామహులకే అసాధ్యం!

రామశాస్త్రికూడా సామాన్య మానవుడే కదా!

కాలం నడిచేకొంది రామశాస్త్రి పరిసర ప్రభావాలకి లొంగిపోక తప్పలేదు. తత్ఫలితంగా దూరదేశాలలో ఉన్న తనవారి ప్రమేయం క్రమక్రమంగా తగ్గిపోతూ ఉండేది. అడపాదడపా వచ్చే ఉత్తరాలవల్ల విషయాలు తెలుస్తున్నా, వాటిని ఆట్టే పట్టించుకునేవాడు కాదు. అలాగే సమాధానమున్నా రాసేవాడు కాదు. వయోదోష సంజనిత ప్రలోభాలు అతనిని పూర్తిగా లొంగదీశాయి. అనుకూల పరిస్థితులు దానికి దోహదం చేశాయి. దానితో క్రమంగా అతడు తనవారికి దూరమై, పరాయిమనిషి అయిపోయాడు.

అక్కడితో ఉత్తరప్రత్యుత్తరాలు కూడా ఆగిపోయాయి.

ఎవరి దారి వారిదే అయింది.

## 2

ఆ తరవాత చాలాకాలానికి రామశాస్త్రి తిరిగి తన దేశానికి వచ్చాడు. ఆ రావడం అన్నివిధాలా మారిపోయి వచ్చాడు.

ఇప్పుడు అతను కొత్తా రామశాస్త్రి కాదు, ఆరెస్ కొత్తా! విదేశాలకి వెళ్లిన చాలామంది భారతీయ యువకుల వలెనే అతనూ మారిపోయాడు.

ఆ చాలామందిలో కొందరు చేసినట్లే, అతనుకూడా తిరిగి వచ్చేటప్పుడు జంటగా వచ్చాడు. పూర్వాశ్రమంలో ఆమె పేరు వయొలా! అతనితో కలిశాక వయొలా కొత్తా అయింది.

పేరుతో చివర కలిసిపోయినట్లే ఈ వయొలా రామశాస్త్రి జీవితంలో కూడా కలిసిపోయింది. అదికూడా



# కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో నోటి దుర్వాసనను ఆపండి... రోజంతా దంతక్షయాన్ని నివారించండి!

కాల్గేట్ 10 మందిలో 7 గురికి వెంటనే నోట దుర్వాసనను నివారించినదని, భోజనము అయిన వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొంటే ఎక్కువ దంత క్షయమును, ఎక్కువ మందికి అరికట్టినదని దంతశాస్త్ర చరిత్రలో పూర్వము ఎప్పుడూ ప్రకటింపబడనట్లు శాస్త్ర పరీక్షలు నిరూపించేయి. ఎందుకంటె : కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో ఒకసారి పళ్లు తోముకొంటేనే 85% వరకు నోటి దుర్వాసన మరియు దంతక్షయమును కలిగించే సూక్ష్మ క్రిములు పోతాయి. కాల్గేట్‌కు మాత్రమే యీ ఋజువు ఉన్నది! ఎంత చక్కని పెప్పర్‌మెంట్ రుచి కూడ ఉంది—కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో రోజూ పళ్లు తోముకొనుటకు పిల్లలు యిష్టపడతారు!








శుభ్రమైన, తాజా శ్వాసకు మరియు తెల్లగా మెరిసే పళ్లకు... ఎక్కువమంది జనులు ప్రపంచములో ఏ యితర టూత్‌పేస్ట్‌కంటె కాల్గేట్‌నే కొంటారు!

DC G 41 TL




వాయిదాలలో డబ్బు చెల్లించే పద్ధతిని రంగారావు రేడియో కొన్నాడు. మరుసటి నెలలోనే అది పనిచేయడం మానివేసింది. కొన్న దుకాణానికే మరమ్మతుకి తీసుకుని వెళ్ళాడు. దుకాణదారు మరమ్మతు చేసి రేడియో తిరిగి ఇస్తూ రంగారావు దగ్గర ఆ నెల వాయిదా మొత్తం రాబట్టుకున్నాడు. ఇలా చాలా నెలలు గడిచాయి. రంగారావుకి అంతకంతకు చిరాకు అధికమయింది.

ఒక నెల వాయిదా మొత్తం చెల్లించి రేడియో తీసుకుంటూ, "ఇలాంటి రేడియో అంటగట్టావేమయ్యా, స్వామీ? కొన్నప్పటినుంచి మరమ్మతులే దీనికి. ఇకముందు అయినా ఇది పని చేస్తుందంటావా? లేక దీన్ని ఏ కాలవలో అయినా పారెయ్యనా?" అని అడిగాడు రంగారావు.

"ఇంక మరమ్మతుకిరాదండి ఇది. మీ వాయిదాలు అన్నీ అయిపోయాయిగా!" అన్నాడు దుకాణదారు.

చిత్రం—ఎస్. టి. రామాచారి (నరసారావుపేట)

బహు విచిత్రంగా జరిగిందంటాడు ఆరెన్ కౌతా!

విదేశాల చదువుకై వెళ్లినప్పుడు ఆ నగరంలో నివాసం కోసం వెదుకుతూ ఉంటే, వయొలా వాళ్ల ఇల్లు దొరికిందట. వయొలా, ఆమె తల్లి—వాళ్లిద్దరే ఉంటూ ఉండేవారుట. తనపట్ల చాలా ఆదరాభిమానాలు చూపేవారుట.

అలా ఉంటూండగా, ఒకసారి తనకి జబ్బు చేయడం, వయొలాకన్యయే తనకి ఉపచారాలు చేయవలసి రావడం, ఆ పరిచయం క్రమంగా ప్రణయంలోకి మారడం, తరవాత పరస్పరాంగీకారాలతో దంపతులు కావడం—ఇదంతా చకచకా ఒకదాని తరవాత ఒకటి మారిపోయే సినిమారీలులా జరిగిపోయాయంటాడు ఆరెన్ కౌతా!

పైగా, దీనికి జన్మాంతర సంబంధం కూడా అంటగడతాడు అతను. లేకపోతే, ఆ నగరంలో తాను ఎంతమంది అందమైన అమ్మాయిలను చూడలేదు? ఎంతమందితో పరిచయం కాలేదు? వారి నెవ్వరినీ కాదని, ఈ వయొలా చేతనే ఆకర్షింపబడడం జన్మాంతర సంబంధం కాకపోతే మరేమిటంటాడు?

జన్మాంతర సంబంధం మాట ఎలా ఉన్నా, వయొలా నిజంగా ఆకర్షింపజేసే వనిత అనడం నిజం! ఆమె అందంలో అటువంటి అనిర్వచనీయమైన శక్తి ఏదో ఉంది. ఆమె పరిధిలోకి వచ్చినవాడు, ఆమెకు వశుడుకాక తప్పదు. ఆ పరవశత్వంలోనే ఆరెన్ కౌతా తన పూర్వజీవితాన్నే పూర్తిగా మరిచిపోయాడని చెప్పవచ్చు. వారిరువురూ కూడా తమ జీవితహవ్యాన్ని యౌవనాగ్నికి ధారవోసి, తృప్తికాము లయ్యారు. అగ్ని కూడా తృప్తిపడడంవల్ల క్రమక్రమంగా ఉపశమించింది.

అటువంటి అవస్థలోనే కౌతా దంపతులు భారతదేశానికి తిరిగివచ్చారు. వచ్చిన కొన్ని సంవత్సరాలవరకూ ఉద్యోగరీత్యా అనేక నగరాలు తిరగవలసి వచ్చింది. తిరిగి తిరిగి, చివరికి విశ్వనాథశాస్త్రిగారి గ్రామం ఉన్న మండలానికి అధిపతిగా వచ్చాడు మిస్టర్ కౌతా! వచ్చిన కొద్దికాలానికే ధర్మనిర్వహణలో, కార్యదీక్షలో, వ్యవహారచతురతలో అఖండమైన పేరుప్రతిష్ఠలు సంపాదించాడు. ఆ మండలాభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డాడు.

ఆ కృషిలో ఎంత కష్టపడుతున్నా మిస్టర్ కౌతాకి ఏదో తెలియని తృప్తి కలిగేది. తనవారి కెవరికో ఉపకారం చేస్తున్న భావం అతనిని ఉత్తేజపరిచేది. ఉద్యోగధర్మంలో అనేక గ్రామాలు తిరగవలసివచ్చేది. అలా తిరిగేటప్పుడు ఒకానొక గ్రామంలో అడుగు పెట్టినప్పుడల్లా, అతని మనోమందిరంలోని అంతరాంతర కుహరాల్లోంచి తలుపులు తెరిచిన సవ్వడి వినిపించేది. అవ్యక్తమైన ఆనందం ఏదో అతనిని రసప్లావితం చేసేది. అందుకని తరుచు ఆ గ్రామమే వెడుతూ ఉండేవాడు ఏదో పని కల్పించుకుని. ఆలోచించగా ఆలోచించగా కొంతకాలానికి తట్టింది, ఆ గ్రామమే తన జన్మభూమి! అని!

అబ్బ! ఎన్నాళ్లకి మళ్లీ చూశాడు!

ఎప్పుడో ముప్ఫయి సంవత్సరాలకి పైగా అయింది విడిచిపెట్టి. అయినా ఆ అనుబంధం అంత బలీయమైనది. కనకనే అటువంటి అనుభూతులు!

విషయం తెలిసిన తరవాత వివరాలు సేకరించకుండా ఉండలేకపోయాడు. కాని ఆ వివరాలు అస్తవ్యస్తంగా ఉండి, అంత సంతృప్తి నీయలేకపోయాయి. అయినా అన్వేషణ మానలేదు. ఎప్పటికయినా సాధించలేకపోతానా అని అతని ఆశ!

మిస్టర్ కౌతా ఇటువంటి ఆలోచనలలో నిమగ్నుడై ఉండడంవల్ల ఇంటిమీద శ్రద్ధ చూపలేక పోయేవాడు. ఇది వయొలా కౌతాకి కోపకారణం అయింది. భర్త తనపట్ల పూర్వం చూపే అనురాగాన్ని ఇప్పుడు చూపడం లేదని ఆమెకు సంశయం కలిగింది. కారణాల కోసం ప్రయత్నించి విఫల అయింది. ఆ విఫలత ఆమెలో ఒక విధమైన చిరాకు రేకెత్తించింది. దానికి తోడు, ఇంతవరకు సంతానం కలగక పోవడంవల్ల, ఆ బంగళాలో తాను ఒక్కత్తే కాలం గడపలేక, తన దేశాచార ప్రకారం క్లబ్బులకీ, కాలక్షేపాలకీ, వెడుతూండేది. వారందరిలోను తన ప్రత్యేకత నిలబెట్టుకోవాలనే తృష్ణ బయలుదేరింది. అందుకని వేషభాషల్లో అధునాతనత్వానికి ప్రాధాన్యం ఇచ్చేది. దానికోసం అనేక విలాసవస్తువులు అవసరమయ్యాయి. వాటిని సంపాదించడానికి తన భర్తకి ఉన్న అధికారాన్ని అతనికి తెలియకుండానే తానుగా ఉపయోగించేది. మొదట్లో ఆయా వస్త్రవిక్రేతలు దీన్ని ఒక లాంఛనంగా పరిగణించేవారు. కాని రానురాను వారికిది సంకటంగా తయారైంది. వారిలో చివరికి కొంతమంది ఈ విషయాన్ని మిస్టర్ కౌతా దృష్టికి తీసుకువచ్చారుకూడా! వాళ్లు భయపడినట్టు ఆయన వాళ్లమీద కేకలు వేయకపోగా, వాళ్ల బాకీలు చెల్లించి మాట దక్కించుకున్నాడు.

ఈ విధంగా ప్రవర్తించినందుకు వయొలామీద మిస్టర్ కౌతాకి ఎంతైనా కోపం వచ్చేది. కాని సభ్యత అడ్డువచ్చి ఆమెను ఏమీ అనేవాడు కాదు... పరోక్షంగా ఆమె ప్రవర్తన మార్చడానికి ప్రయత్నించి, ఆమె విపరీత సమాధానాలతో హతాశుడయ్యాడు. దానితో ముభావంగా ఉండిపోయేవాడు. ఆమె మరింత రెచ్చిపోయేది. క్రమంగా వారిద్దరి మధ్య అనురాగం దూరం కాజొచ్చింది.

సరిగ్గా ఇటువంటి సమయంలోనే వయొలా కౌతాకి తన భర్తకి పూర్వం ఒక భార్య, కొడుకుకూడా ఉన్నారన్న విషయం తెలిసింది. ఆ అనుమానంతో సతమతమై, భర్తని నిలదీసి అడిగింది. ఆయన యథార్థాన్ని ఒప్పుకోక తప్పలేదు. దానితో మరింత రెచ్చిపోయి, నానా రభస చేసిపారేసింది. పది మందిలో పరువు నిలబెట్టుకోడానికి మిస్టర్ కౌతా నోరు మూసుకుని ఉండవలసి వచ్చింది.

ఇరువురి మనస్సుల్లోను సంఘర్షణ వృద్ధికాజొచ్చింది. తనమీద కసికొద్దీ భార్య చేసే విపరీతవ్యయానికి ఒకపక్క, తనమీద అనుమానంతో మాటిమాటికీ మాటలతో తనని వేధించేదానికి ఇంకో పక్క, తనవాళ్లు అనుకున్నవాళ్ల ఆచూకీ తెలియక ఒకపక్క మిస్టర్ కౌతా నలిగిపోతూ ఉండేవాడు.

భర్త తనపట్ల నిరాదరణ చూపుతున్నాడనీ, దానికి కారణం మునుపటి భార్యమీద మనసు పడడం అనీ అనుమానంతో అతనిని ఎంతగా సాధించినా, వేధించినా భర్త చెక్కుచెదరక పోవడంతో వయొలా కౌతా సహనం కోల్పోయింది. ఇంక ఈ వేదన సహించలేక, తన దేశాచారప్రకారం విడాకులు ఇచ్చి మిస్టర్ కౌతాకి దూరం అయిపోవా

లనే నిర్ణయానికి వచ్చేసింది.

ఆమె నిర్ణయాన్ని విన్నప్పుడు కూడా మిస్టర్ కొతా చెక్కు చెదర లేదు. బాధనంతటిని లోలోపలే దాచుకున్నాడు. ఆమె బలవంతం చేయక పోయినా, అంతవరకు ఉన్న తన నిలవలో సగం ఆమెకి ఇచ్చి, ఆమె నిర్ణయానికి తానూ అంగీకరించాడు.

వెళ్లిపోయింది వయొలా! ఆ తరవాత మిస్టర్ కొతాజీవితం మరింత శూన్యంగా అనిపించింది. ఆ దుర్భర శూన్యస్థితిలో అతనికి ఒక ఆధారం ఎంత అవసరమో కొట్టవచ్చినట్టు కనబడింది. జీవితా కాశంలో పశ్చిమార్ధానికి కుంగిపోతున్న తన బ్రతుకులోకి ఇప్పు డెవ్వరు ప్రవేశించి అండగా నిలుస్తారు? ఇన్ని సందేహాల్లోనూ అతని అంతరాంతరాల్లో ఏదో ఆశ మినుకు మినుకుమంటూ ఉండేది. ఆ సమయాల్లో ఏదో ఒక ఆశ, తన జీవితంలోకి రావలసినవారు వచ్చి, తనకి అండగా ఉంటారని, అప్పుడు తన జీవితం ప్రశాంతంగా గడిచిపోతుందని— ఒక ఆశ చిగురించి క్రమక్రమంగా పెంపొందుతూ వచ్చేది.

దానిని యథార్థం చేసుకోడానికి ముందు కొంత అన్వేషణ చేయాలి. అందుకై అతను అహరహం కృషి సల్పేవాడు.

## 3

అలాంటి అన్వేషణలోనే హఠాత్తుగా తారసపడ్డాడు అవధాని మిస్టర్ కొతాకి. మొదట తానే గుర్తుపట్టి పలకరించాడు. కాని అవధాని వెంటనే గుర్తు పట్టలేకపోయాడు. ఆనవాళ్ళు చెప్పిన తరవాత, గుర్తుపట్టి ఎంతో సంతోషించాడు. "ఎన్నాళ్లకి కలుసుకున్నాం?" అన్నాడు.

అవును, ఏ నాటి మాట? తన తండ్రిగారి వద్ద శాస్త్రాలు నేర్చుకుంటుండేవాడు అవధాని. అప్పటికితాను బాగా చిన్నవాడు. వయోభేదం ఉన్నా, చనువువల్ల ఒకరి కొకరు సన్నిహితు లయ్యారు. తాను పై చదువులకి వెళ్లిపోయినా అవధాని మాత్రం తన చదువు సాగించి, తన తండ్రి తరవాత ఆ స్థానానికి రాగలిగాడు. అందుచేతనే అవధానికి కొతా విశ్వనాథశాస్త్రిగారన్నా, వారి కుటుంబమన్నా ఎంతో భక్తి ప్రపత్తు లున్నాయి. ఆ భావంతోటే వారి వ్యవహారాల్లో ఎన్నింట్లోనో చేదోడువాదోడుగా ఉండేవాడు. వారి కుటుంబంలో అతనికి తెలియని విషయాలు లేవు.

ఆ ఆశతోనే మిస్టర్ కొతా అవధానిని తన ఇంటికి తీసుకువచ్చాడు. "ఇప్పటికీ నా మీద కోపం తీరలేదా, అవధానీ?" అని నవ్వుతూ ప్రశ్నించాడు. ఆ నవ్వులో వేడికంటె వేదనే ఎక్కువ ఉంది.

విదేశాల్లో ఉండగా తాను వయొలాను వివాహమాడిన సంగతి తెలిసినప్పుడు అవధాని చాలా కోపంగా ఉత్తరం రాశాడు.

అవధాని సమాధానం చెప్పకుండా ఇంటిలోపల చూశాడు అనుమానంగా.

"వయొలా వెళ్లిపోయింది, అవధానీ! పూర్తిగా విడాకులిచ్చేసి తన దేశం వెళ్లిపోయింది. ఇప్పుడు నేను ఒంటరి వాణ్ణయిపోయాను. ఇప్పటికైనా నీ కోపం—"

"మరి అప్పుడు నువ్వు చేసిన పనికి ఎవరికైనా కోపం వస్తుంది."

"అవుననుకో. అప్పటి పరిస్థితుల ప్రభావం అటువంటిది. వయస్సు పెరిగినకొద్దీ వేడి చల్లారకుండా ఉంటుందా?"

"అది సరే. ఇప్పు డింక ఏం చేద్దామని?"

"అదే తోచడం లేదు. జీవితం పూర్తిగా శూన్యం అయిపోయి నట్లనిపిస్తుంది. ఈ వయస్సులో అందరికీ అవసరమైన ఆసరా నాకు లేకుండా పోయింది. దానికేంగాని మనవాళ్లంతా బావున్నారా?"

ఆ ప్రశ్నలో ఏదో ఆశ మిళితం అయింది. దానికి అవధాని వెంటనే సమాధానం చెప్పకపోయేటప్పటికి తానే అడిగాడు తల దించుకుని:

"జానకీ వాళ్ళెక్కడున్నారో, ఏం చేస్తున్నారో—"

"నాకూ సరిగ్గా తెలియదు. అప్పుడు మన ఊరునుంచి ఆ చంటి వాణ్ణి తీసుకుని తన అన్నదమ్ముల దగ్గిరికి వెళ్లిపోయింది. కొడుకు చదువు కొచ్చే వచ్చేటప్పటికి వాళ్లతో బాటు ఢిల్లీలో ఉంది. అక్కడే కుర్రాణ్ణి బళ్లోవేసి చదివించేది. తరవాత వాళ్లవాళ్లు ఆ ఊరునుంచి ట్రాన్స్ఫర్ అయి వెళ్లిపోయినా తాను మాత్రం అక్కడే ఉండి పిల్లడిని చదివించింది. ఆమె రాసినప్పుడల్లా మన ఊరునుంచి నేను సొమ్ము పంపుతూ ఉండేవాణ్ణి. ఆ తరవాత కొంతకాలానికి ఇక్కడి భూములుకూడా అమ్మేసి, ఆ డబ్బు బాంకులో వేసుకుంది. కొడుకు పెద్ద చదువులకి అవసరమని, అంతా దగ్గిరుంటే, ఎప్పుడు ఎంత కావలిస్తే అంతా తీసుకోవచ్చునని అలా చేసినట్టు రాసింది. కొడుకు చదువులకై పోయిన తరవాత ఆమె అక్కడినించి వెళ్లి పోయింది. వెళ్లిపోయేముందు రాసింది ఉత్తరం. ఆ తరవాత మళ్లీ రాలేదు."

"కుర్రాడి చదువుల కోసం అంత దూరం వెళ్లవలసి వచ్చిందా?"

"అన్నదమ్ము లక్కడ ఉన్నారని కొంతా, ఇంక ఈ ప్రాంతాల్లో ఉండకూడదని కొంతా అలా చేయించిందిట. ఇక్కడే ఉంటే ఆ కుర్రాడికి చుట్టుపక్కలవాళ్లు తండ్రిని గురించి లేనిపోనివి చెప్పి మనస్సు పాడుచేస్తారనీ, తనకీ ఈ జ్ఞాపకాలు బాధ కలిగిస్తాయనీ, వాటిని మరిచిపోవడానికి అదొక్కటే మార్గమనీ వెళ్లిపోయిందిట! ఈ విషయాలన్నీ తరవాత నాకు ఉత్తరాల్లో రాసేది."

"కొడుకుకోసం చాలా శ్రమ పడిందన్న మాట."

"అవును, ఏం చేస్తుంది మరి! నీ అంతట నువ్వు అలా వెళ్లిపోయావు. మీ నాన్నగారు పోయారాయిరి! ఇంక జీవితంలో ఆమెకు మిగిలింది ఆ కొడుకే గదా! వాడు చిన్నతనంలో వచ్చీరాని జ్ఞానంలో తండ్రిని గురించి నిసిగించే వాడుట. అన్నింటికీ తగిన విధంగా చెప్పి, తన తండ్రి దూరదేశాల్లో పెద్ద ఉద్యోగంలో ఉన్నాడనీ, ఎప్పుడో తిరిగివస్తాడనీ, అప్పటికి తానుకూడా అంత గొప్పవాడు కావాలనీ చెప్పి ప్రోత్సహిస్తూ ఉండేదిట! చివరికి ఆమె ఎలాగయితేనేం నెగ్గింది!"

"ఢిల్లీనుంచి వెళ్లిపోతూ రాసిన ఉత్తరంలో ఏమని ఉంది?"

"తన కొడుక్కి పెద్ద ఉద్యోగం ఏదో అయిందని, దాని ట్రెయినింగ్‌కి ఈ ప్రాంతాలకే వేశారనీ, వివరాలు తరవాత రాస్తాననీ రాసింది."

"ఈ ప్రాంతాలలోనా? ఏ డిపార్టుమెంటో, ఎక్కడో జ్ఞాపకం లేదా?"



సీతాపతి అప్పుడే కాఫీ తాగి, తాపీగా కూర్చుని, పత్రికాపఠనం ప్రారంభించాడు తన గదిలో.

ఒక యువకుడు కంగారుగా లోపలికి వచ్చి, "నమస్తే!" అంటూ ఎదురుగా ఉన్న కుర్చీలో చతికిల బడ్డాడు.

"నమస్తే!" అన్నాడు సీతాపతి, అతను ఎవరో తెలుసుకొనడానికి ప్రయత్నిస్తూ.

"ఆరు నెలల క్రితం మీరు నా గుండెనొప్పికి ఇచ్చిన మందు బాగా పనిచేసిందండి" అన్నా డా యువకుడు.

"ఏమిటీ?!" అన్నాడు సీతాపతి తెల్లబోతూ.

"పైకం లేక నే నా మందు మళ్ళీ కొనలేకపోయానండి. ఈమధ్య గుండె నొప్పి మళ్ళీ వస్తూందండి."

"నా కేమీ అర్థం కావడం లేదు. ఏమిటీ గొడవ?" అన్నాడు సీతాపతి విసుగ్గా.

"అదాండి? క్రిందటిసారి డబ్బు లేక మీకు మూడు రూపాయలే ఇచ్చానండి. ఈ సారి పరీక్ష చేసినందుకు పూర్తిగా చెల్లించుకుంటానండి!" అన్నా డా యువకుడు ప్రాధేయ పడుతూ.

సీతాపతి బిగ్గరగా అరిచాడు: "మీకు గుండె మాత్రమే కాదు, కన్ను, చెవికూడా పరీక్ష చేయించుకో వలసిన అవసరం ఉంది. ఎవరైనా స్పెషలిస్టు దగ్గరికి వెళ్లండి. ఆరు నెలల క్రితం మిమ్మల్ని పరీక్షించిన డాక్టర్ని కాదు నేను, ప్లీడరు సీతాపతిని."

చిత్రం—ఎస్. టి. రామాచారి (నరసారావుపేట)







RATAN BATRA/BB/TL/10-A


"ఎక్కడో జ్ఞాపకం లేదుకాని, అన్నట్టు, మీ డిపార్టుమెంటేనని జ్ఞాపకం."

"మా డిపార్టుమెంటా? ట్రెయినింగా? ఈ మధ్య నా దగ్గిర ఒకతను ట్రెయినింగయిమొన్ననే రెండు నెలల క్రితమే పూర్తిచేసి వెళ్లాడు. ఒకవేళ అతనే కాదు కదా?"

"అతని పేరు?"

"రావ్ అని చెప్పాడు. పూర్తిపేరు కనుక్కోవడం అవసరం లేక భావ్యం కాదని ఊరుకున్నాను."

"కుర్రాడెలా ఉంటాడు?"

"చాలా బావుంటాడు. అతనిని చూడగానే నా హృదయం ఎందుకో చలించింది కూడా! పని విషయంలో ఎంతో చురుకుగా ఉండేవాడు. చాలా సరదా అయినవాడు. నా ట్రెయినీలలో అంత మంచివాణ్ణి చూడలేదు."

"పూర్తిపేరు తెలుసుకునే అవకాశం ఇప్పు డుంటుందా?"

"ఆగు, నా ఫైలులో ఎక్కడైనా దొరుకుతుందేమో?" అని మిస్టర్ కౌతా లోపలికి వెళ్లి ఒక ఫైలు చేత్తో పట్టుకువచ్చి, కాగితాలు తిరగ వేసి, "ఆ! ఇదిగో, ఇక్కడ ఉంది. కె. వి. రావ్‌ట!"

అవధాని ముఖంలో ఏదో వెలుగు కనిపించింది. అతని స్వరంలోకూడా ఆవేగం ధ్వనించింది.

"కె. వి. రావ్ అంటే పూర్తిపేరు ఏమై ఉంటుంది?"

"ఏమని చెప్పగలం? ఏదైనా కావచ్చు. వెంకట్రావ్, వీరేశ్వరరావ్, విశ్వేశ్వరరావ్, వీరభద్రరావు—"

"విశ్వనాధరావుకూడా కావచ్చును కదా?"

"అవును. ఏం, అలా అడిగావు?"

"మీ అబ్బాయి పేరు నీకు జ్ఞాపకం ఉందా?"

"భలేవాడివే! మా నాన్నగారి పేరేగా పెట్టుకున్నాను?"

"అయితే ఆ కె. వి. రావ్ మీ అబ్బాయి విశ్వనాధరావే ఎందుకు కాకూడదూ?"

"అవధానీ!" గట్టిగా అరిచినట్టు అన్నాడు మిస్టర్ కౌతా. తరవాత తమా యించుకుని మామూలుగా, "అవధానీ. అది నీ ఊహేనా? నిజమే నంటావా?" అన్నాడు.

"ఊహైనా నిజమేననిపిస్తోంది. నీ దగ్గిర ట్రెయినింగ్ అయిన కుర్రాడే మీ అబ్బాయి అని నా విశ్వాసం. ట్రెయినింగ్ అయ్యాక అతనిని ఎక్కడికి వేశారు?"

"ఈ పక్కతాలూకాకే. వెళ్లి

కనుక్కుందామా?"

"తొందరపడకు, శాస్త్రీ! నేను ముందు వెళ్లి విషయం తెలుసుకు వస్తాను. జానకి అభిప్రాయం ముందుగా తెలుసుకోవాలి."

"సరే, నీ ఇష్టం! నువ్వే వెళ్లిరా. అయినా జానకి నన్ను క్షమిస్తుం దంటావా?"

"నయొలా ఉంటే ఏమో చెప్పలేను కాని, నీ ప్రస్తుత పరిస్థితి విన్నాక నీ పట్ల సానుభూతి చూపించవచ్చు. అదీ కనుక్కుంటామగా మాటల సందర్భంలో."

"అయితే ఒక చిన్న మాట! నా ధోరణి ఏమాత్రం విముఖంగా ఉన్నా, దానిని నా పరిస్థితి కారణంగా నా పట్ల సానుభూతిగా మార్చడానికి ప్రయత్నం చేయకు. ఆమె మనఃస్ఫూర్తిగా అంగీకరిస్తేనే—"

"నాకు ఆమాత్రంతెలియదుటోయ్, శాస్త్రీ! అయినా మా నాన్న అంటూ ఉండేవాడు, భారతీయులైన వారెవరూ ఈ సంప్రదాయాలని కాదనలేరనీ, ఆ భారతీయత వారి రక్తాల్లో అంతర్గతంగా ప్రవహిస్తూనే ఉంటుందని. జానకిమాత్రం భారతదేశంలో పుట్టిందే కదా! సరే. వెళ్లివస్తాను. తిరిగి వచ్చిన తరవాత నేను కనిపిస్తాను."

"మంచిది. అవసరం అయితే నా కారు తీసుకువెడతావా?"

"ఇప్పు డక్కరలేదు. తరవాత చూస్తాను. వస్తాను."

## 4

ఆ వేళంతా జానకమ్మగారు ఆలోచనలతో సతమతమై పోయారు. అవధాని గారు విషయమంతా చెప్పినప్పుడు ఆమె మొదట్లో నమ్మలేకపోయింది. ఆయన దృఢంగా చెప్పేటప్పటికి ఏదో తెలియని ఆనందం కలిగింది. ఇంత కాలం ముల్లులా బాధించిన ఆ వ్యథ తీరినట్లయింది. మనస్సుకి ఎంతో హాయి కలిగినట్లుంది. అవధానిగారు వచ్చినప్పుడు అబ్బాయి కాంపుకి వెళ్లడం వల్ల వాడికి విషయం ఇంకా తెలియదు. వాడింకా రాలేదు మరి. ఏ ఊర్లో ఏం పనిచేస్తున్నాడో? ట్రెయినింగ్ అయినా తిరగడం తప్పలేదు.

ట్రెయినింగ్ జ్ఞాపకం రాగానే జానకమ్మకు ఆ నాటి సంఘటనలు మనస్సులో మెదిలాయి. చేరిన మొదటి రోజున ఇంటికి వచ్చి విశ్వం చెప్పిన విషయం వినగానే ఆ ఆఫీసరు ఈయనే నేమోననే అనుమానం కలిగి నాయమైంది. కొత్తా పేరే అందుకు కారణం.



చాంపియన్
(REGD)
బనీయన్లు
చాంపియన్ నిటింగ్ కంపెనీ పో.బా.నెంబర్ 256, తిరుపూర్-2
ఈ మార్కు చూచి. ఇంటర్‌లాక్, సాదా, మరియు మేలైన ఈజిప్షన్ బనియన్లు.

# పురుషుల అవసరాలు తీరుటకు ఒకాసా






ఒకాసా పురుషులు సఫలజీవితమును జీవించుటకు శక్తిని యిస్తుంది. అకాలంగ వయస్సు చెల్లడం అరికట్టి, ఆరోగ్యమును మెరుగు, అన్నిటికంటె ముఖ్యంగ, యౌవన వీర్యమును, సత్తువను తిరిగి యిస్తుంది. లక్షలాది ప్రజలు ప్రపంచమంతటా ఒకాసా, ఆధునిక టానిక్ – రెస్టోరెటివ్ బిళ్ళలు ఉపయోగిస్తున్నారు. ఒకాసా, పురుషులకు, స్త్రీలకు వేరువేరుగా లభిస్తాయి.

ఒకాసా - హార్మో - ఫార్మా.లి లండన్ - బెర్లిన్ ఉత్పత్తి

కెమిస్టులందరివద్ద, దొరకుతాయి లేక మాకు వ్రాయండి.

OKASA CO. PVT. LTD. P O BOX 396, BOMBAY-1.

CU-347

AG 33 TL

# నొప్పిని అతిశీఘ్రంగా తొలగించడానికి 'ఆస్ప్రో' మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది






వీటికోసం క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను వాడండి. నొప్పి • తల నొప్పి • ఒళ్ళు నొప్పి • ఫ్లూ • జ్వరముతో కూడిన జలుబు • కీళ్ళ నొప్పి • గొంతుక నొప్పి • పంటి పోటు

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్ళలు. అవసరమైతే మళ్ళీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ళ, లేక డాక్టర్ సలహా ప్రకారము వేసుకొనవలెను

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' నొప్పిని నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.

## క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

నికోలస్ (N) తయారు

ఆ ఇంటిపేరు కలవారు ఎందరో ఉండవచ్చు అని అనిపించినా, ఆరోప్ కొతాకి సరిగ్గా వివరం ఊహిస్తే సరిపోతుందని అనిపించేది తన మనసుకి.

ఆ తటపటాయింపు కొంత కాలానికి తీరే అవకాశం విచిత్రంగా వచ్చింది. ఆ నాడు తాను ఇంటి ముందు తోటలో ఏదో కోస్తూ ఉండగా "మిస్టర్ రావ్!" అనే గొంతుక వినిపించి అటువైపు తిరిగింది.

గేటులో కారు దిగి ఒక నడి వయస్కుడు ముందుకి వస్తున్నాడు. తాను తోటలోంచి ఇంట్లోకి వెళ్లాలని తొందరగా నడుస్తోంది. రెండు దారులూ కలిసేచోటికి వచ్చినప్పుడు ఆయనని సరిగ్గా చూసే అవకాశం కలిగింది. ఒక్కసారి తన హృదయం జల్లుమంది.

'ఆయనే! సందేహం లేదు. ఎంత మందిలో ఉన్నా, ఎంత మారిపోయినా తాను గుర్తుపట్టగలదు. హే భగవాన్, ఏమిటీ పరీక్ష!'

అంతట్లోకే విశ్వం లోపలినుంచి రావడం, ఇద్దరూ కలిసి కారెక్కి వెళ్లిపోవడం జరిగిపోయాయి. బహుశః ఆయన తనని చూసి ఉండరు. చూసినా గుర్తు పట్టలేకపోవచ్చు. ఇప్పటి తన ఆకారం చూస్తే, తనవాళ్లే ఆశ్చర్య పోతారు. ఎన్నేళ్ల క్రితమో చూసిన ఆయన గుర్తుపట్టక పోవడం ఆశ్చర్యం కాదు. ఇంతకీ ఈయన ఇక్కడెందుకు ఉన్నట్టు? ఇలా ఎందుకు వచ్చినట్టు? విశ్వం ఆయనతో ఎందుకు వెళ్లినట్టు?

తిరిగివచ్చిన విశ్వం ఆయనే తన ఆఫీసర్ అని చెప్పినప్పుడు మరింత ఆశ్చర్యం కలిగింది. విధి ఎంత విచిత్రమైనది! తండ్రిదగ్గిరే కొడుకుకి ట్రెయినింగ్. కాని ఒకరి కొకరు తెలియదు! ఆహా!. . .

ఆ మరునాడే విశ్వం తన ఉద్యోగపు టూరుకి వెళ్లవలిసి రావడంతో వాడితో బాటు తానుకూడా బయలుదేరింది. ఆ హడావిడిలో విశ్వంతో ఈ విషయం ప్రస్తావించడానికే పడలేదు.

మరికొన్నాళ్లకి అవధానిగారు వచ్చి ఆ తెగిపోయిన తంత్రులని ముడివేసి పోయారు. ఆయన పరిస్థితి అంతా అవధానిగారు చెప్పినప్పుడు తానెంతో కదిలిపోయింది. ఆయన తనకి అన్యాయం చేశారన్న కోపంకన్న, ప్రస్తుతం ఆయన పడుతున్న ఏకాంత వేదన విన్న తరవాత కలిగిన జాలి బలీయమైపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆదుకోవడమేకదా అర్ధాంగి లక్షణం! అందుకనే అవధాని

గారు అడగగానే తాను కాదనలేక పోయింది. కాదనలేకపోవడం ఏమిటి తన మొహం! తనకి కావలిసినదీ అదే కదా! అందుకోసమేగా ఇన్నాళ్ళ వేచి ఉన్నది!

• * •

గుమ్మంలో కారాగిన చప్పుడు వినడంతో తన ఆలోచనలలోంచి తేరుకుని, గుమ్మంవైపు చూసింది జానకమ్మ. ముందు అవధానిగారు వస్తున్నారు. ఆయన వెనక ఇంకో ఆయన వస్తున్నారు. చటుక్కున లేచింది. ఏదో సంభ్రమం! ఏదో ఆనందం! ఏదో ఆందోళన! కంగారుగా లోపలికి వెళ్లిపోయింది.

"అమ్మా, జానకమ్మా, ఏం చేస్తున్నావమ్మా!" అన్న అవధానిగారి మాటలు హాలులోంచి వినిపిస్తున్నాయి.

సమాధానం చెప్పడానికి కూడా మాటలు తడబడుతున్నాయి.

"వస్తున్నాను, బాబూ, కూర్చోండి. కాఫీ పట్టుకు వస్తున్నాను" అని ఎలాగో చెప్పి ఆ పనిలో నిమగ్న మయింది. కాఫీ కలుపుతున్నంతసేపూ గుంజాటన పడిపోతూంది "ఈకాఫీ ఆయన ముందుకు పట్టుకుని ఎలా వెళ్లడమా?" అని. అలాగే తయారుచేసి, ట్రేలో పెట్టుకుని హాలులోకి వెళ్లి గుమ్మం దగ్గిరికి వచ్చేటప్పటికి అప్పుడే ఇంట్లోకి అడుగు పెడుతున్న విశ్వం పిలుపు "అమ్మా!" అని వినిపించడంతో కొంత బరువు తగ్గినట్లయింది.

ఈలోగా హాలులో మిస్టర్ కొత్తా గారిని చూడగానే విశ్వం గబగబా ఆయన దగ్గిరికి వెళ్లి, "నమస్కారం, సార్! ఎంతసేపయింది వచ్చి? సారీ, సమయానికి లేకపోయాను. క్షమించండి!" అంటూ అతి ఆప్యాయంగా మాట్లాడాడు.

అతని ముఖం చూస్తూ అలాగే ఉండిపోయారు మిస్టర్ కొత్తా! విశ్వం పాతపరిచయంతో అడుగుతున్నా, మిస్టర్ కొత్తా మాత్రం కొత్త అనుభూతితో చూస్తున్న విషయం అతనికి తెలియదు. పితృవాత్సల్యం అంతా మిస్టర్ కొత్తా కన్నులలో తొణికిసలాడిన ట్లనిపించింది అవధానిగారికి.

మిస్టర్ కొత్తా తేరుకుని సమాధానం చెప్పేలోగా లోపలినుంచి జానకమ్మ కంఠం వినిపించింది, "బాబూ, విశ్వం! ఈ కాఫీలు తీసుకువెళ్లి ఇయ్యి" అని. ముందు ట్రేతో కాఫీలు తీసుకు వస్తున్న విశ్వం, అతని వెనకాల మెడ నిండా కొంగు కప్పుకుని వస్తున్న జానకమ్మని చూడగానే మిస్టర్ కొత్తా గారి కళ్లు చెమర్చాయి. గుండె గొంతుక లోన కొట్లాడినట్లయింది. అనిర్వచనీయానందంతో వాళ్లవైపే చూస్తున్నారు. ఆయన చేతులు అప్రయత్నంగా కాఫీకప్పు అందుకుంటూంటే "నమస్కారం!" అన్న జానకి అభినందన వినిపించింది.

ఆయన చెవులకి వీణానాదం వినిపించి నట్లయింది. ఆ వైపు అలాగే చూస్తూ ఉండిపోయారు. అప్పటి జానకమ్మ ఆకారం చూస్తే, ఆయన మనస్సు ద్రవించిపోయింది. తైల సంస్కారం లేని జుట్టు, నిరాభరణమైన శరీరం, ధరించిన సాదాచీర—మూర్తీభవించిన శోకదేవతలా కనిపించింది. ఆ కళ్లలోని తేజస్సుకి ఆయన అచ్చెరు వందారు.

అంతలో విశ్వం కంఠం వినిపించింది. "అమ్మా! ఈయనేనమ్మా నాకు ట్రెయినింగ్ ఇచ్చిన ఆఫీసరు. నేను చెబుతూ ఉండేవాణ్ణి కదూ ఎంతో మంచివారని—నా పట్ల పుత్రవాత్సల్యం చూపించేవారని—"

"స్వంతకొడుకు పట్ల వాత్సల్యం చూపించడంకూడా ఒక విశేష మేనా?" ఈసారి వినిపించింది అవధానిగారి కంఠం. ఆయన ముఖంలో చిరునవ్వు వెలుగుతూంది.

"ఏమిటి, మీరు—" అర్థం కాక అయోమయంగా చూశాడు విశ్వం.

"ఆయన అవధానిగారని మనకి కావలిసినవారే బాబూ! ఇప్పటివరకూ మన కుటుంబానికి అండగా ఉండి ఎంతో సహాయం చేశారు" అని పరిచయం చేసింది జానకమ్మ.

ఆశ్చర్యంలోనుంచి తీరుకోక పూర్వమే నమస్కారం చేశాడు విశ్వం.

"ఇప్పుడూ సహాయం చేయడానికే వచ్చాను" అన్నారు అవధాని. అని మిస్టర్ కొత్తా వైపు చూశారు. మళ్లీ విశ్వం వైపు చూసి, "అవును, బాబూ, ఈయన మీ తండ్రిగారు కొత్తా రామశాస్త్రిగారు" అన్నాడు.

తల్లివైపు తిరిగాడు విశ్వం యాంత్రికంగా. "అవును, బాబూ! ఈ విషయం ఇంతకుముందు చెప్పడానికి వీలు చిక్కలేదు. మొన్న అవధానిగారు వచ్చాక అన్ని వివరాలూ తెలిశాయి."

విశ్వం మిస్టర్ కొత్తా, కాదు, రామశాస్త్రివైపు చూశాడు. పెదవులు విడివడి, "నాన్నా!" అన్న శబ్దం చేసినట్లనిపించాయి. రామశాస్త్రిగారు ముందుకు చాపిన చేతులలోనికి వెళ్లాడు విశ్వం.

ఇరువురూ ఒకరి నొకరు హత్తుకున్నారు. ఇద్దరి కళ్లూ చెమర్చాయి. ఆ ఆనందం భంగపరచడం ఇష్టంలేనట్టు హాలంతా నిశ్శబ్దంగా ఉంది.


ఆ అనుభూతినుండి తేరుకుని రామశాస్త్రి జానకమ్మవైపు తిరిగారు. ఆమె కొంగుతోకళ్లు ఒత్తుకుంటూంది. ఆమె వైపు నడుస్తూ, డగ్గుత్తికతో ఆయన "నన్ను క్షమిస్తావా, జానకీ!" అని ఎలాగో అనగలిగారు.

ఒక్క విసురున వచ్చి ఆయన పాదాలమీద పడిపోయింది జానకమ్మ. కొంతసేపటిదాకా నిశ్శబ్దంగా ఉన్న ఆ హాలులో ఆమె ఎక్కిళ్లే వినిపించాయి. కళ్లవెంబడి ప్రవహించే కన్నీరును తుడుచుకునే ప్రయత్నం చేయలేదు రామశాస్త్రి.

నిశ్శబ్దాన్ని భంగం చేస్తూ ఏదో మాట్లాడబోయిన విశ్వం భుజంమీద చేయి వేసి, వీధిలోకి దారితీశారు అవధాని. విషయం గ్రహించినవాడిలా నిశ్శబ్దంగా ఆయనతో నడిచాడు విశ్వం.

తోటలో తిరిగాక అన్నారు అవధానిగారు: "అదే, బాబూ, విశేషం. ఎంతకాలం గడిచినా, ఎంత దూరం పోయినా ధర్మప్రతిపాదితమైన అనురాగం అంతరంగాల్లో అంతర్వాహినిగా సాగుతూనే ఉంటుంది. దానిని ఆపడం ఎవరి తరం కాదు. అది అజేయం." ★

*




చిత్రం—సుదామ (హైదరాబాదు-36

*